
# కొంగుముడి

పెద్దిభొట్ల సుబ్బరామయ్య




మాది ఎంతో పెద్ద సంసారం. మా జేజినాయన పోయినాక మా నాయనమ్మ మాతోనే ఉండేది. ఎపుడూ ఎర్ర నూలుచీర కట్టుకొనేది. బీరకాయ పీచుల్లాంటి మా సంబంధాల్లో, నా తో బాటు నావయసు వాళ్ళం నల్గురం. మొత్తం బంధువుల్లో అల్లరికి మారుపేరు మేం.

**మేం** నల్గురం కలిశామంటే చాలు- ఏదో ఘనకార్యం చేయాల్సిందే. ప్రతీసారి మాదిరి వేసవి సెలవుల్లో మాతో గడపడానికి వచ్చారు వాళ్ళు.

ఎక్కడ్నుంచి మొదలుపెడ్తే బావుంటుందని నల్గురం రాత్రి మేడ మీద మీటింగు పెటుకున్నాం. పోయినసారి ఏమి చేశామని ఆలోచనల్లో ఉంటే రామం కోపంగా "పోయినేడాది ఏమి చేశామన్న సంగతి వదిలేద్దాం. ఈసారి కొత్త విషయం కనుక్కుందాం" అంటూ ఏకగ్రీవ నిర్ణయం తెలియజేశాడు.

"పోనీలేరా! లేనిపోని గొడవలు మన మధ్య ఎందుకూ!" ముక్కు చీదుకుంటూ గుర్నాధం అన్నాడు.

"ఒరేయ్! నే నో సంగతి చెప్తాను గానీ... కానీ!' ' నీళ్ళు నములుత్తూ ... ప్రణాళిక సిద్ధం చేసినట్లు మొహంపెట్టాడు శ్రీధర్.



"ఏమిటో, అది కాస్తా సెలవియ్యి, తండ్రీ" విసుగ్గా మొహం పెట్టి నిల్చున్నాడు అందరికన్నా పొట్టి వాడైన వేంకటేశం.

"నీకెపుడూ, తొందరేరా! కాస్త నిదానించి, పని సాధించు కోవాలిగానీ!" లౌక్యం బోధించాడు శ్రీధర్.

"ఇంతకీ అసలు విషయం చెప్పరా" అన్నాడు రామం.

"ఏమిటంటే! అసలు సంగతి విన్నాక నన్ను చితకబాదితే మళ్లా మీ జట్టులో ఉండనంటే ఉండను." కండిషన్ పెట్టాడు శ్రీధర్.

"సరే! టెన్షన్ పెట్టొద్దు. విషయం కక్కు!" గట్టిగా చెప్పాడు రామం.

చిన్నప్పటి నుండి రామానికి లీడర్‌షిప్ క్వాలిటీస్ కాస్త ఎక్కువేమోనని మా అభిప్రాయం. దేనికంటే...

## వారం వారం కథాప్రభ

డెసిషన్ మేకింగ్ వాడికి వెన్నతో పెట్టిన విద్య. ఎంత గట్టి సమస్యకైనా అట్టే పరిష్కారం చెప్తాడు వాడు.

ముగ్గురం కల్సి రామాన్ని మరోసారి ఈ బృహత్ కార్యానికి నాయకుడిగా ఎన్నుకున్నాం.

గొంతు పెగల్చుకుని మెల్లగా అన్నాడు శ్రీధర్- "మీ నాయనమ్మ చీరకొంగుకు ఓ ముడి ఉంది కదూ!"

"అవును" అన్నాడు రామం.

"ఆ కొంగుముడిలో ఏముందో అది మనం కను క్కోవాలి?" నెమ్మదిగా అసలు విషయం బయట పెట్టాడు శ్రీధర్.

"అమ్మో! పోయిపోయి మా నాయనమ్మ కొంగుముడి తోనా ఆటలు. ఆమెకది తెల్సిందో మన వీపులు విమానం మోతే !" భయంతో బిక్కమొగం వేశాడు రామం.

"ఒరేయ్! నాయకత్వం స్వీకరించావ్, తమ పర భేదా లుండ రాదు సుమా !" రూల్సు చెప్పాడు గుర్నాధం.

"సరే! రేప్రొద్దున్నుంచే మన కార్యక్రమం మొదలు పెడ్తాం."

నల్గురం నిర్ణయించుకొని, భోజనాలకు వెళ్లాం. భోజనాలైనాక నల్గురం నాయనమ్మ మంచం దగ్గర కింద పరుపు లేసుకొని పడుకున్నాం.

కర్ర ఊతతో నిదానంగా నడచి వచ్చి, మంచం మీద కూర్చుంది నాయనమ్మ. కింద పరుపులపై పడుకున్న మమ్మల్ని చూసి "ఏరా, భడవల్లారా ! ఏదో ప్రళయం తెచ్చేటట్లున్నారు మీరు" అని, మళ్ళీ తాను- "ముసుగుతన్ని అపుడే పడుకున్నారా' ' అంటూ ఊత కర్రతో తట్టింది మమ్మల్ని.

మా ఆలోచనల్లో మేం ఉన్నాం. ఠక్కున లేచి నాయనమ్మ చుట్టూరా నిల్చున్నాం.

"ఓరి మీ దుంపదెగా! నిద్రపోలేదట్రా!"

## బాలీవుడ్ బాణీ



ద్రౌపది పాత్రలో నటించాలనేది మాధురీ దీక్షిత్‌కు ఎన్నాళ్ల నుంచో తీరని కోరికగా మిగిలింది. టీ.వీ. మహాభారత్ చూశాక, ఈ కోరిక పుట్టలేదు సుమా! మొదటి నుంచే ఎందుకో ఆమెకు ఈ పాత్ర అంత చాలా ఇష్టం. అయితే ఇటీవల మహాభారత్ ఆధారంగా నిర్మిస్తున్న ఒక చిత్రంలో మాధురి ద్రౌపదిగా నటిస్తున్నదనే పుకారు షికారు చేసింది. ఈ విషయాన్ని ఆమెనే అడిగితే, అటువంటిదేమీ లేదనీ, ఇది కేవలం కావాలని కొందరు సృష్టించిన పుకారు మాత్రమేననీ చెప్పింది. ఈ పాత్ర విషయంలో ఇంతవరకు ఏ నిర్మాతా తనను సంప్రదించలేదనీ అంది. మరి ఆమె కోరిక తీరేదెప్పుడు?

మసూద్ అన్సారి

అంటూ ఆశ్చర్యం వ్యక్త బరిచింది.

"నానమ్మా !నానమ్మా! కథ చెప్పవా?" మారాం చేశాం.

"అనగా అనగా ఓ రోజు ..." అంటూ మొదలు పెట్టుంటే, "ఇదిగో! అట్టాంటి కథలు వద్దు. క్రొత్త కథ ఏదైనా చెప్పు" గుర్నాధం నొక్కి చెప్పాడు.

"ఒరేయ్! మీరు వింటే వినండి లేకపోతే లేదు! పాత కథలే చెప్తా ! క్రొత్తవి ససేమిరా చెప్పను." ఢంకా కొట్టినట్లు చెప్పింది.

ముసలావిడ కదా! అంత చురుకుదనం ఉండదు కాబోలుననుకొని, ఆవిడ్ని మాటల్లోపెట్టి కొంగుముడి కోసం వళ్ళంతా కళ్ళు చేసుకొని చూస్తున్నాం. ఊహూ... లాభం లేదు. ఎక్కడా కనబడడం లేదు. అంత హఠాత్తుగా ఎక్కడికి మాయమైందా అంటూ గమనించాం. అదికాస్తా బొడ్లోకి దోపుకునుంది.

ఇక ఈ రోజు లాభం లేదనుకొని నిద్రలోకి జారుకున్నాం.

ప్రొద్దున్నే నిద్రలేచి పెరట్లోకి వెళ్ళి మొహాలు కడక్కొని పెద్దమ్మ గ్లాసుల్లో పోసిచ్చిన పాలు త్రాగి, మళ్లీ వేటలో పడ్డాం.

ఎపుడు లేచిందో ఏమె మా ముసలి నాయనమ్మ, వరండాలో ఓ ప్రక్క కూర్చుని వత్తులు చేస్తోంది. కొంగుముడి కోసం మా కళ్ల తీవ్రంగా అన్వేషిస్తున్నాయ్.

మా గుంపులో వేంకటేశానికి తొందరెక్కువ. వాడు డైరెక్టుగా- "నానమ్మా! నానమ్మా! నీ కొంగుముడిలో ఏముందే?" అడిగేశాడు.

అంతే- క్షణంవరకు ఏమయిందో మాకెవరికీ తెలియ లేదు. కారణం బుర్రల్లో చుక్కలు మెరిశాయి. వేంకటేశం ప్రశ్నకు బదులుగా నాయనమ్మ తన ఊత కర్రతో మమ్మల్ని వాయించింది తలలు తిరిగేటట్లు.

"భడవల్లారా!" సిగ్గు దొంతరలు పొర్లివస్తుంటే అంటూంది నాయనమ్మ, కళ్లద్దాలు సవరించు కుంటూ.

"ఓమ్మో!" అంటూ నల్గురం నాల్గు దిక్కులకు పరిగెత్తాం.

కొంత సమయం అయినాక పెరట్లోకి పనిమీద వెళ్లిన గుర్నాధం గట్టిగా "నాయనమ్మ స్నానానికి వెళ్లిందోచ్" అన్నాడు. వార్త దావానలంగా క్షణాల్లో ఎగప్రాకింది. మొదలైంది మా నిరీక్షణ. బాత్‌రూం లోకి దూరిన నాయనమ్మ ఎపుడెపుడొస్తుందా అని ఎదురుచూస్తున్నాం.

తడిచీర చుట్టుకుని ఇవతలకి వచ్చింది. కొంగుకు ముడి ఉంది. ఆముడి కూడా నాయనమ్మ లాగా తడిసి ఉంది. అంటే తడిసినా కూడా పాడైపోని వస్తేవేదో అందులో ఉంటుందన్న, పెద్ద విషయం కనుక్కున్నట్లు పోజు కొట్టాం.

దేవుడి గదిలోకి పోయి పాడిచీర కట్టుకుని, బయటి కొచ్చింది. ఆశ్చర్యం. తడిచీర కొంగుకు ఉన్న ముడి ఇప్పుడు పాడిచీరలోకి మారింది. అంటే ఈ రోజంతా, మళ్లీ ఆమె వంటిమీద ఉంటుందన్న మాట.


మాలో తొందరపాటు ఎక్కువున్న వేంకటేశం, పరుగెత్తి కెళ్లి- "నానమ్మా! తడిసినా పాడైపోనిది ఏది?" అంటూ సందేహం వెలిబుచ్చాడు, సూటిగా అడిగితే మళ్లీ ఎక్కడ కొడ్తుందేమోనని.

"ఆత్మరా బడుద్దాయ్" చెప్పింది నాయనమ్మ.

ఆ సమాధానంతో తృప్తి పడని శ్రీధర్ విసుక్కుంటూ "నా తలకాయ కాదూ! ఆత్మలూ, భూతాలు మా కెందుకే" అన్నాడు.

"అయినా ఇప్పుడవన్నీ ఎందుకర్రా?" అనుమానంగా చూసింది.

"టిఫిన్ తిని పొండిరా, పిల్లలూ" అంటూ పెద్దమ్మ పొలికేక వేసింది వంటింట్లోంచి.



ప్లేటులో ఉప్మా వడ్డిస్తుంటే అమ్మను అడిగాడు రామం- "అమ్మా! నాయనమ్మ కొంగుముడికి ఏం కట్టుకుని తిరుగుతుందే! రాత్రి లేదు, పగలూ లేదు, ఎప్పుడూ ఆ ముడి ఉండాల్సిందే. అందులో ఏంపెట్టుకుందే?"

ప్రపంచంలో వినకూడనిది విన్నట్లు చేతిలో ఉన్న ఉప్మా గిన్నె దబ్బున క్రింద పెట్టి బుగ్గలు నొక్కుకుంటూ- "నాకేం తెల్సు! కాపురానికి వచ్చినప్పటి నుండి చూస్తున్నా! నేను కూడా కనుక్కోలేక వదిలివేశా!" బదులిచ్చింది.

'అమ్మో! అంటే ఏళ్ల నుండి పాతాళభైరవి రహస్యంలా దాచుతూ వస్తుందంటే, ఆ రహస్యాన్ని మనం ఛేదించాల్సిందే' శపథం చేసుకున్నాం.

ఆ రోజు మా జేజినాయన తద్దినం రోజు. పురోహితులు ఏవో మంత్రాలు చదువుతూ తమ తమ పనులు చేసుకుంటూ పోతున్నారు. మా నాన్నగారూ, పెదనాన్నలు, మరియు బాబాయిలూ అందరూ వరుసగా కూర్చుని తర్పణాలు వదులుతున్నారు.

నువ్వులూ, దర్భలూ ... హోమం ... ఏమిటో అక్కడంతా 'మడి' అని మమ్మల్ని రానీలేదు.

బయటి వీధి అరుగుపై కూర్చొని, పిచ్చాపాటి మాట్లాడు కుంటున్న మేము నల్గురం "ఎట్లారా ఈ రహస్యాన్ని బయటికి తెచ్చేది" అనుకుంటున్నాం.

గుర్నాధానికి దాహమేసి,'మంచినీళ్లు త్రాగొస్తా' నని చెప్పి ఇంట్లోకి వెళ్లాడు. ఎంత స్పీడుగా లోపలికి వెళ్లాడో అంత స్పీడుగా బయటికి వచ్చి- "ఒరేయ్! నాయనమ్మ ... నాయనమ్మ...." ఆయాసం తీసుకుంటున్నాడు.

"చెప్పరా! నాయనా ... ఏమైంది ... నాయనమ్మా" ఆత్రుతగా అడిగాం.


నాయనమ్మ... ఆ మూల కూర్చుని, కొంగు ముడిని మాటి మాటికీ విప్పదీసి చూసుకుంటూ ఏడుస్తోంది" అన్నాడు.

"అంటే, ఆ వస్తువేదో జేజినాయనకు సంబంధించినదై ఉండాలి" అనుకున్నాం.

"అవున్రా! ఈ రోజు జేజినాయన తద్దినం కూడా! గుర్తుకొచ్చి ఏడుస్తోంది కాబోలు" అనుకున్నాం.

మా మేధాసంపత్తికి మమ్మల్ని మేమే పొగుడుకున్నాం.

భోజనాలు కానించి బ్రాహ్మణులు వెళ్లిపోయారు. మాకు భోజనాలు వడ్డిస్తున్నారు. ఇంతలో




గలభా! నాయనమ్మ పెద్దగా ఏడుస్తోంది. ఏమైందో నని విస్తర్ల ముందు కూర్చున్న వాళ్లం కాస్తా లేచి నాయనమ్మ చుట్టూరా చేరాం.

"ఏమైందత్తయ్యా!" అంటూ మా పెద్దమ్మ అడుగుతోంది నాయనమ్మను. ఆమెకు కాస్తంత చనువు ఎక్కువ. పెద్దకోడలు గదా!

"ఏమీ లేదమ్మా"! అంటూ చేత్తో తడుముకుంటూ వెతుక్కుంటోంది. ఆత్రుత చంపుకోలేక "ఒరేయ్! ఇక్కడేదన్నా కనబడుతుందేమో, చూడండ్రా" అని అడిగింది నాయనమ్మ.

ఏనుగెక్కినంత సంబరమైంది మాకు. కారణం



అప్పారావు : ఇదిగో 'ఖాళీ' కార్డు వచ్చింది! ఎక్కడ నుండి?!

సుబ్బారావు : బహుశా మా ఆవిడ నుండి కాబోలు!

అప్పారావు : అది సరే! ఖాళీ పోస్టుకార్డు ఎందుకని వచ్చింటుంది?!

సుబ్బారావు : ఓస్ అదా! నాకూ... మా ఆవిడకూ మాటల్లేవుగా!!

**తరిగొప్పుల వి.ఎల్.ఎన్. మూర్తి**
*(రాయపూర్)*

వెతకబోయిన తీగ ఎదురైనట్లు, ఆ అన్వేషణా భారం మా మీద పెట్టినందుకు.

నానమ్మ కొంగుకు ముడి లేదు. అది బోసిగా ఉంది.

గబగబా వెతుకుతున్నాం. 'ఊహుఁ' లాభం లేదు. ఎంత వెదికినా కన్పించడం లేదు. అది ఉంగరమో ... ఏమో ... ఊహించుకుంటూ.

అపరాధ పరిశోధకుల్లా మెల్లగా వంటింట్లోకి ప్రవేశించాం.

"ఒరేయ్! ఇక్కడేం చేస్తున్నార్రా. ఇక్కడ మడి రాకండి" గద్దిస్తూ చెప్పింది పెద్దమ్మ.

అన్నం వండిన గుండిగ క్రింద మెరుస్తూ 'ఓ రాగి బిళ్ల.'

"ఇదేనా" తీసి చూపాం.

"అవున్రా అబ్బీ" అంటూ ఆ రాగిబిళ్లను చేతిలోకి తీసుకుని ముద్దుపెట్టుకుంది. అందరం వింత చూస్తున్నాం.

ఆఫ్ట్రాల్ రాగిబిళ్లనా ఇన్నేళ్లుగా కాపాడుకొస్తుందని ఆశ్చర్యపోయాం. కాని ఏదన్నా విశేషం ఉంటుందని ఊహించాం. మా కృషి ఫలించింది. సంతోషంలో మేము ఉన్నాం. కొంగుముడి తీసి ఉంది.

మళ్లీ ఆ రాగి దమ్మిడీని కొంగుముడిలో దాచేస్తూ, 'గర్భాదానం రోజు మీ జేజినాయన నాకు తొలి కానుకగా దీన్ని నా కొంగుకు కట్టాడ్రా!' అసలు విషయం చెప్పి, "ఆయన తీపి గుర్తుగా ఈ దమ్మిడీని కళ్లల్లో వత్తులు వేసుకుని కాపాడుకుంటున్నా." ఆనంద భాష్పాలు రాల్చుతూ అంది నాయనమ్మ.

✱